# మీ మరణానంతర జీవితము గురించి ఏడు వాస్తవ సత్యములు!



అమేజింగ్ ఫ్యాక్ట్స్

కరపత్రములు

మిమ్మల్ని ప్రభావితము చేయు వాస్తవ సత్యములు

**ఆపిల్** సహ వ్యవస్థాపకుడు మరియు పెద్ద–కోట్లాధికారి స్టీవ్ జాబ్స్ 2005లో "**మరణం** మనమందరం పంచుకునే గమ్యం" అని ప్రకటించారు. ఆరు సంవత్సరాల తరువాత అతను 56 సంవత్సరాల వయస్సులో కన్నుమూసినప్పుడు అతను చెప్పినది ఎంత సరైనదో మనం కనుగొన్నాము.

మీకు ఇప్పటికే తెలిసినట్లుగా, ప్రతి ఒక్క మానవుడు – ధనికుడు మరియు పేదవాడు, పేరున్నవాడు మరియు పేరు లేనివాడు – స్టీవ్ జాబ్స్ యొక్క విధిలో భాగస్వామ్యం పొందియున్నారు లేదా చివరికి పొందుతారు. "ఆదామునందు అందరు ... మృతి పొందుచున్నారు" అని బైబిలు చెప్పుచున్నది (**1 కొరింథీయులకు 15:22**). ఆదాము హవ్వలు తోటలో పాపం చేసినప్పుడు, వారు మరియు వారి తరువాత జీవించిన ప్రతి ఒక్కరూ మరణావకాశాన్ని ఎదుర్కొంటారు.

కానీ మనం చనిపోయిన తర్వాత మరేదైనా జరుగుతుందా? సమాధికి మించిన జీవితం యొక్క తలంపు మీ మనస్సులో ఎప్పుడైనా మెదిలిందా? మనం మన సమాధులకు వెళ్ళినప్పుడు నిజంగా ఏమి జరుగుతుందని బైబిలు చెప్పుచున్నది? మనం వెంటనే పరలోకానికి, లేదా నరకానికి వెళ్తామా ... లేదా మధ్యలో ఎక్కడైనా ఉంటామా?

## మీ మరణానంతర జీవితం గురించి ఏడు బైబిలు ఆధారిత వాస్తవ సత్యాలు ఇక్కడ ఉన్నాయి!

### 1 మానవులు నేలమట్టి వంటివారు!

మరణానంతర జీవితం గురించి సత్యాన్ని అర్థం చేసుకోవటానికి మానవుడు అంటే ఏమిటో మరియు ఏమి కాదో అని తెలుసుకోవడం ముఖ్యం.

ప్రజాదరణ పొందిన నమ్మకానికి విరుద్ధంగా, మన శరీరంలో ఆత్మలను ఉంచుకోము. బదులుగా, మీరే ఒక జీవాత్మ (ఒక జీవించే వ్యక్తి), దీనిని బైబిలు రక్తమాంసములతో కూడిన "జీవాత్మ" అని పిలుస్తుంది. **ఆదికాండము 2:7**, "దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికారంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను" అని చెప్పుచున్నది.

ఇది వినడానికి వింతగా ఉండవచ్చు, కానీ బైబిలు స్పష్టముగా చెప్పుచున్నది. హెబ్రీలో, మీరు ఒక నెఫెష్ – ఒక జీవాత్మ, లేదా ఒక జీవించే వ్యక్తి. మరియు జీవాత్మలు (లేక మనుష్యులు) చనిపోయినప్పుడు, లేఖనాల ప్రకారం, వారు మన్నయిపోతారు.

వేరొక ప్రదేశానికి తేలియాడిపోయే ఆత్మ మీకు లేదు.

## 2 మరణము నిద్ర వంటిది!

మీరు ఎప్పుడైనా సమాధిపై ఇంగ్లీషులో RIP (ఆర్.ఐ.పి.) అనే సంక్షిప్తపదాన్ని చూశారా? ఇది "Rest in Peace" (రెస్ట్ ఇన్ పీస్), అనగా "ప్రశాంతంగా విశ్రాంతి తీసుకో" అని అర్థం. మరణం నిద్ర వంటిది అనే తలంపు ఎక్కడ నుండి వచ్చింది? బైబిలు నుండే!

లేఖనంలో, "నిద్ర" అనే పదాన్ని మరణాన్ని వివరించడానికి తరచుగా ఉపయోగిస్తారు. "సొలొమోను తన పితరులతో కూడ నిద్రించి, సమాధి చేయబడెను" (**1 రాజులు 11:43**). తన స్నేహితుడు లాజరు చనిపోయినప్పుడు, "లాజరు నిద్రించుచున్నాడు" అని యేసు ప్రభువు చెప్పెను (**యోహాను 11:11**). ఆయన శిష్యులు లాజరు నిజంగానే నిద్రించుచున్నాడని అనుకున్నారు, కాని "యేసు అతని మరణమును గూర్చి ఆ మాట చెప్పెను" (**13వ వచనము**).

మరియు మీరు నిద్రపోతున్నప్పుడు ఏమి జరుగుతుంది? మీరు తాత్కాలికంగా మీ చుట్టూ జరుగుతున్న అంతటినీ తెలుసుకోలేని అపస్మారక స్థితిలో ఉంటారు. మరణమందు మనకు సరిగ్గా అదే జరుగుతుంది. కనుక మీరు నిజంగా మేల్కొని పరలోకంలో అవగాహన కలిగి ఉన్నప్పుడు మీరు నిద్రించుచున్నారని చెప్పడంలో అర్థమే లేదు. లాజరు నిద్రించుచున్నాడని యేసు చెప్పినప్పుడు, తన స్నేహితుడికి ఆ క్షణంలోనే పరలోకంలో మేల్కొని ఉన్న ఒక ఆత్మ ఉందని ఆయన నమ్మలేదు, ఆయన నమ్మగలడా?

**గమనిక : యేసు ప్రభువు మరణాన్ని నిద్రతో పోల్చాడు ఎందుకంటే, ఒక రోజు, మీరు మరియు మిగతా వారందరూ దాని నుండి మేల్కొంటారు!**

## 3 మరణము గురించి మోసములు!

చరిత్రలో, మనం చనిపోయినప్పుడు ఏమి జరుగుతుందో అన్నదాని గురించి సాతాను ప్రజలను మోసం చేస్తున్నాడు. మొదట, అతడు హవ్వతో, "మీరు చావనే చావరు" అని అబద్ధము చెప్పెను (**ఆదికాండము 3:4**). అయినప్పటికీ, ఆమె నశించిపోతుందని దేవుడు చెప్పాడు – అంతేకాని ఆమె చనిపోయిన వెంటనే, మరొక ప్రదేశంలో శాశ్వతకాలం గడపడం ప్రారంభిస్తుందని కాదు. (**ఆదికాండము 2:16, 17 చూడండి.**)

అప్పటి నుండి, కోట్లాది మంది నిజాయితీపరులు జీవితం నిజంగా మరణం వద్ద ముగియదు అనే భావనను కలిగి ఉన్నారు. దీనిని "మరణము లేని ఆత్మ," పునర్జన్మ, లేదా పరకాయ ప్రవేశము అనే బోధల ద్వారా, చనిపోయిన వారు నిజంగా మరణమును తట్టుకొని జీవిస్తున్నారని వారు నమ్ముతారు.

కానీ ఇది నిజం కాదు! "నీవు పోవు పాతాళము (సమాధి) నందు పనియైనను ఉపాయమైనను జ్ఞానమైనను లేదు" (ప్రసంగి 9:10). పనియైనను, జ్ఞానమైనను, మరేమైనను సమాధిలో లేదని బైబిలు చెప్పుచున్నది.

## 4 మీరు చనిపోయిన వారితో మాట్లాడలేరు!

అందుకే, ఎంత మంది ప్రజలు నమ్మినా నమ్మకపోయినా, మరణించిన వారితో మాట్లాడటానికి మీకు మార్గం లేదు. అంతేకాక, "ఇంద్రజాలకునినైనను, కర్ణపిశాచి నడుగువానినైనను (చనిపోయినవారిని పిలిచేవాడు), దయ్యములయొద్ద విచారణచేయు వానినైనను మీ మధ్య ఉండనియ్యకూడదు" (ద్వితీయోపదేశకాండము 18:10, 11).

ఇశ్రాయేలుకు మొదటి రాజు అయిన సౌలు కఠినమైన పాఠం నేర్చుకున్నాడు. చనిపోయిన ప్రవక్త నుండి సలహా పొందాలన్న ఆశతో, అతను మరణించినవారిని పిలిపించగలదనే ఒక (కర్ణపిశాచిని) మంత్రగత్తెని ఆశ్రయించాడు. మంత్రగత్తె సమూయేలును చూడలేదు, కానీ "ముసలివాడొకడు పైకి వచ్చుట" చూచెనని బైబిలు చెప్పుచున్నది (1 సమూయేలు 28:14). అంతేకాక, సౌలు మాత్రమే అది సమూయేలు అని "తెలిసికొనెను", కాని అతడు సమూయేలు కాదు. చివరికి, "యెహోవా దృష్టి యెదుట … ద్రోహము చేసినందుకును, … కర్ణపిశాచముల యొద్ద విచారణ చేయుదానిని వెదకినందుకును సౌలు హతమాయెను" (1 దినవృత్తాంతములు 10:13).

మనం అలాంటి అభ్యాసాలలో పాల్గొనవద్దని దేవుడు ఎందుకు

పట్టుదలగా ఉన్నాడు? ఎందుకంటే తనను తాను వెలుగుదూతగా మార్చుకోగల సాతానుడు (**2 కొరింథీయులకు 11:14**), మరణించిన ప్రియమైన వ్యక్తిగా కూడా కనబడవచ్చును – సౌలు మరియు హవ్వ వంటి వారివలె సాతానుని అబద్ధాల ద్వారా మీరు మోసపోవాలని ప్రభువు కోరుకోడు!

## 5 ప్రతి ఒక్కరూ పునరుత్థానమవుతారు – ప్రతి ఒక్కరూ!

ప్రఖ్యాత హాస్య నటుడు మరియు ప్రసిద్ధ తాగుబోతు డబ్ల్యుసి. ఫీల్డ్స్ అతని మరణ పడకలో పడుకున్నప్పుడు, అతను బైబిలు చదవడం ప్రారంభించాడని జరిగిన కథ చెప్పబడింది. "బిల్," అనే ఒక స్నేహితుడు, "నీవు ఎప్పుడూ చర్చికి వెళ్ళే వ్యక్తివి కాదు. ఇప్పుడు ఎందుకిలా చేయడం?" అని ఆశ్చర్యపోయాడు.

మరణిస్తున్న ఆ వ్యక్తి, "నేను లొసుగులు సాకుల కొరకు చూస్తున్నాను!" అని బదులిచ్చాడు.

ఫీల్డ్స్ తీర్పును ఎదుర్కోవటానికి ఇష్టపడలేదని అనిపిస్తుంది, కాని బైబిలు, "మనుష్యులొక్కసారే మృతి పొందవలెనని నియమింపబడెను, ఆ తరువాత తీర్పు జరుగును" అని చెప్పుచున్నది (**హెబ్రీయులకు 9:27**). ఇది నిజం! మీరు మరియు ఇప్పటివరకు జీవించిన ప్రతి ఒక్కరూ, పాపి మరియు పరిశుద్ధుడు, తీర్పులో నిలబడటానికి ఒక రోజు పునరుత్థానమవుతారు. (**2 కొరింథీయులకు 5:10 చూడండి.**)

కానీ తరువాత ఏమి జరుగుతుందో మీరు నిర్ణయించుకోవచ్చును!


## 6 మరణము శాశ్వతముగా ఉండవలసిన అవసరము లేదు – మీరు ఎంచుకుంటేనే!

దేవుడు "యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచున్నాడు" (**2 పేతురు 3:9**). ఇక్కడ, "నశించడం" అంటే రెండవ మరణం మరణించడం (**ప్రకటన 2:11**), దాని నుండి పునరుత్థానం లేదు. యేసు ప్రభువు చూపించే దయను తిరస్కరించే వారి గురించి మాట్లాడుతూ, ఒకానొక దినమందు, "వారిలో ఒకనికి వేరైనను చిగురైనను లేకుండ … కాల్చివేయును" అని బైబిలు చెప్పుచున్నది (**మలాకీ 4:1**).

మానవులందరూ ఎదుర్కొనే నిద్ర వంటి మరణం వలె కాకుండా, "రెండవ మరణం" తీర్పు తరువాత సంభవిస్తుంది మరియు అది శాశ్వతమైనది. (**ప్రకటన 21:8 చూడండి.**)

## 7 అయితే మీరు పరలోకములో సదాకాలము జీవించవచ్చును!

యేసు ప్రభువు, "నా తండ్రి యింట అనేక నివాసములు కలవు, లేని యెడల మీతో చెప్పుదును, మీకు స్థలము సిద్ధపరచ వెళ్లుచున్నాను" (**యోహాను 14:2**). యేసు ప్రభువును మీ రక్షకుడిగా స్వీకరిస్తే, మీ పేరు మీద నిత్యత్వము ముద్రించబడి ఉంటుంది. ఇది మీరు కోరుకునేది అయితే, దయచేసి క్రీస్తులో ఎదగడానికి మీకు సహాయపడటానికి ఉచిత ఆన్‌లైన్ పాఠాల కొరకు **AmazingFactsIndia.org** అనే వెబ్‌సైట్‌ను దర్శించండి.




## ఇంకా మరింత తెలుసుకోవాలనుకుంటున్నారా?

అయితే "మరణించినవారు నిజముగానే మరణించియున్నారా" అనే మా స్టడీ గైడ్ పత్రిక మీరు మరణించిన తరువాత ఏమి జరుగుతుంది అన్నదాని గురించి బైబిలు-ఆధారిత సమాధానాలను కనుగొనడానికి గొప్పగా మీకు సహాయపడుతుంది! మీ ఉచిత ఆన్‌లైన్ డిజిటల్ కాపీని డౌన్‌లోడ్ చేసుకోవడానికి **Dead10.AFTV.in** అనే వెబ్‌సైట్‌ను దర్శించండి.

---

AMAZING FACTS
India

www.AFTV.in
Post Box No 51
Banjara Hills, Hyderabad 500034
+91 916 916 4480 | Bookstore.AFTV.in